

మానకొండూర్‌రూరల్: వెల్ది గ్రామంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అ'పూర్వ'సమ్మేళనం

శంకరపట్నం మండలం మెట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1991-92, హుజూరాబాద్‌రూరల్ మండలం సింగాపూర్ గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్ 2001-02, మానకొండూర్‌రూరల్ మండలం వెల్ది గ్రామం జెడ్పీహెచ్‌ఎస్ 2006-07 పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆయా పాఠశాలల ఆవరణలో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చదువుకున్న రోజులనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు.

శంకరపట్నం/హుజూరాబాద్‌రూరల్/మానకొండూర్‌రూరల్:



శంకరపట్నం: మెట్‌పల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో...



హుజూరాబాద్‌రూరల్: సింగాపూర్ గ్రామంలో...

క్లుప్తంగా

రెండో విడత గొర్రెలు పంపిణీ చేయాలి

సైదాపూర్: రెండో విడత గొర్రెల పంపిణీలో రూ.10 లక్షలకు ఒక యూనిట్ చేపట్టాలని కురుమ యువ చైతన్య సమితి మండల అధ్యక్షుడు వెంగళ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చే గొర్రెల పంపిణీకి గొల్ల కురమలు వాటా ధనం చెల్లించి ఐదేళ్లు కావస్తోందని, వెంటనే పంపిణీ చేసి గొల్ల కురుమలను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. ఉపాధి చూపాలనే ప్రభుత్వ లక్ష్యం కేవలం 21 గొర్రెలు యూనిట్‌తో లబ్ధిదారుడికి ఉపాధి దొరకడం లేదన్నారు. కనీసం 60 గొర్రెలు, పాక, పశుగ్రాసంతో రూ.10 లక్షలకు యూనిట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

మట్టి టిప్పర్ల పట్టివేత

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సిర్సపల్లి గ్రామ శివారు నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్నారని గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించగా ఆదివారం మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్లను పట్టుకున్నారు. ఈసందర్భంగా ఎస్‌ఐ రాజన్న మాట్లాడారు. పట్టుకున్న టిప్పర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించామని, అక్రమంగా మట్టి తరలిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

పదిశాతం నష్టపోయినా పరిహారం అందించాలి

రామడుగు: అకాల వర్షాలతో పదిశాతం నష్టపోయిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పూరెల్ల శ్రీకాంత్‌గౌడ్ డిమాండ్ చేశారు. మండలంలో వర్షాలతో నష్టపోయిన పంటలను ఆదివారం పరిశీలించారు. ప్రభుత్వం ప్రతి రైతుకు పరిహారం అందించాలన్నారు.

ప్రతి రైతుకు పరిహారం అందించాలి

ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని కరీంనగర్ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నాగి శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రం ఆదివారం పంట నష్టం పరిశీలనకు వచ్చిన అధికారులతో ప్రతి ఎకరాకు పరిహారం అందేలా నివేదిక రూపొందించాలని డిమాండ్ చేశారు. పరిహారం అందించకుంటే పార్టీ పక్షాన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఘనంగా కిడ్స్ డే



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

జమ్మికుంట: పట్టణంలోని విద్యోదయ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం కిడ్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ యేబూషి రామస్వామి మాట్లాడుతూ.. విద్యోదయ విద్యా సంస్థలు స్థాపించి ముప్పై ఏళ్లు పూర్తి చేసుకుందని, అనేక మంది విద్యార్థులకు అత్యుత్తమ విద్య అందించి, అసాధారణ ఫలితాలు సాధించామన్నారు. ఈసందర్భంగా చిన్నారు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్ యేబూషి జ్యోతి, ఆర్యన్ కౌషిక్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.1.50 లక్షల ఆర్థికసాయం

వీణవంక: మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో రాజోజుల శంకరాచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామస్తులు రూ.1.50 లక్షల విరాళం సేకరించి మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. ఈసందర్భంగా శంకరాచారి కుటుంబ సభ్యులు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, పల్లెర్ల కిరణ్, అంజయ్య, ఎలుబాక శ్రీనివాస్, గోనెల సమ్మయ్య, సాంబమూర్తి, కొలిపాక రామస్వామి, శంకర్‌రెడ్డి ఉన్నారు.

సర్వాయి పాపన్నకు నివాళి



హుజూరాబాద్‌లో నివాళులర్పిస్తున్న గౌడ నాయకులు

మానకొండూర్: మండలంలోని మద్దికుంట గ్రామంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్, మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి గోపగోని నవీన్‌గౌడ్, సంతోష్‌గౌడ్, టెక్కర్ల శ్రీనివాస్ గౌడ్, సాగర్ గౌడ్, నల్లగొండ శ్రీకాంత్ గౌడ్, మధు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో పాపన్న వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. శ్రీనివాస్, శ్రీకాంత్, తిరుపతి, సదానందం, సంపత్, వీరస్వామి, ప్రవీణ్, శివ, అభిలాశ్ పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని సైదాపూర్ రోడ్డు మూలమలుపు వద్ద పాపన్న విగ్రహానికి గౌడ కులస్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



శంకరపట్నం: కేశవపట్నంలో...

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప వీరుడని కొనియాడారు. పాపన్న నిరుపేదలకు చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో తాళ్లపల్లి శ్రీనివాస్, చింత శ్రీనివాస్, పంజాల కుమారస్వామి, పంజాల రాంశంకర్, పంజాల సదానందం, కక్కెర్ల సారయ్య, మచ్చిక చందు, గోపగాని మహేష్, బుర్ర కుమార్, బొంగోని రవి, అంజాల శ్రీధర్, చీకట్ల శ్రీనివాస్, పిల్లల లక్ష్మయ్య, పంజాల సతీష్, పల్లెల శంకర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రామడుగు: మండలంలోని పలు గ్రామాల వీవోలతో ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ క్యాంపు కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వీవోలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

పరామర్శ...

మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త పైండ్ల మధు తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆదివారం ఎమ్మెల్యే ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, నాయకులు పాపిరెడ్డి, తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యేతో వీవోలు

వైఎస్సార్‌టీపీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు



వైఎస్సార్‌టీపీ నియోజకవర్గస్థాయి సమావేశంలో నాయకులు

గంగాధర: రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, అవినీతిని ప్రశ్నిస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న వైఎస్సార్‌టీపీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి తడగొండ సత్యరాజ్‌వర్మ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మధురానగర్ చౌరస్తాలో ఓ ఫంక్షన్ హాలులో పార్టీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసంధర్భంగా మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌టీపీ సునామీ సృష్టిస్తుందన్నారు. పార్టీ కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు, యువకులు వైఎస్సార్‌టీపీలో చేరుతున్నారని, బీఆర్‌ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. సమావేశంలో ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి రాజేందర్‌రెడ్డి, దాసరి రవిశాస్త్రి,అత్తపురం తిరుపతి, ఎడవెల్లి అరుణ్‌కుమార్, కడుదుల నాగరాజురెడ్డి, ఎల్లాల రాజిరెడ్డి, జగిత్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు గాదె స్రవంతి, నాయకులు భూమేశ్, అంజయ్య, రమేష్, రవి, తిరుపతి, చంద్రయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

జమ్మికుంట: మండలంలోని మాచనపల్లి గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మతల్లి ఆలయ నిర్మాణానికి దాతలు ఆదివారం విరాళం అందజేశారు. అప్పని రాజు రూ. 20,016, పానగంటి వెంకన్న రూ.15,116, బండి మల్లయ్య రూ.10,016 ఇచ్చారు. ఈ సందర్భగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహ కరించాలని కోరారు. కమిటీ సభ్యులు రాజేశ్వర్‌రావు, రాజమల్లు, బండారి తిరుపతి, బొజ్జం తిరుపతిరెడ్డి, పర్లపల్లి రమేష్, పర్లపల్లి నాగరాజు, వీర్ల సాంబమూర్తి, గుర్రపు సంపత్‌రెడ్డి, ఇటికాల రవీందర్, పోతరాజు కుమారస్వామి గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న దాతలు

పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలి

గంగాధర: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి గ్రామాల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పనిచేయాలని పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామంలో ఆదివారం బూత్ సశక్తి కరణ్ అభియాన్ కార్యక్రమం సందర్భంగా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఇల్లందకుంట: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో పార్టీ శక్తి కేంద్రం ఇన్‌చార్జి సమావేశం మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా సంపత్‌రావు హాజరై మాట్లాడారు. పార్టీ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజల వద్దకు తీసుకెళ్లాలన్నారు. ఇల్లందకుంట మండల సంస్థాగత ఇన్‌చార్జి కర్ణాకర్, మండల ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, శ్రీనివాస్, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మడ్డి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు తడిగొప్పుల రమేష్, అబ్బిడి తిరుపతిరెడ్డి, మండల కార్యదర్శి మురహరిగోపాల్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మురహరి శంకర్, మట్ట పవన్‌రెడ్డి, కొక్కుల దేవేందర్, మక్కపల్లి కుమార్, మోటపోతుల రాజమల్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంపత్‌రావు

ఆదరణ ఓర్వలేక అనర్హత వేటు

రామడుగు: భారత్ జోడో యాత్రకు ప్రజల నుంచి వచ్చిన ఆదరణ ఓర్వలేక బీజేపీ ప్రభుత్వం రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేశారని కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రావణ్‌నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం మాట్లాడారు. బీజేపీ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఎస్సీ డిపార్ట్‌మెంట్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వెన్న రాజమల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బి.తిరుపతి,నాయకులు కట్ట శంకర్, రేణుకుంటబాపురాజు, శ్రీనివాస్‌గౌడ్, ఆసిఫ్, చంద్రయ్య, శ్రీనివాస్, రవి,రాయుడు, సత్యనారాయణ పలువురు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: రాహుల్‌గాంధీపై అనర్హత వేటు సరికాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు ఊకంటి మధుకర్, ఎలుకపెల్లి సంపత్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో మాట్లాడారు. రాహుల్‌గాంధీపై కేసు నమోదు చేసి రెండేళ్ల జైలుశిక్ష, పార్లమెంట్ సభ్యత్వం రద్దు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు రామకృష్ణ,ఓదెలు, తిరుపతిరెడ్డి, మర్రి వీరారెడ్డి, గంగారపు మహేష్,జితేందర్‌రెడ్డి, సందీప్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, దంసాని రమేష్, సంపత్,ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఇల్లందకుంట: మాట్లాడుతున్న నాయకులు

బియ్యం అందజేత



బియ్యం, నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

గన్నేరువరం: మండలంలోని హన్మాజిపల్లె గ్రామానికి చెందిన శ్యామల సతీష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను జంగపల్లి ప్రభుత్వ పాఠశాల 2007 పదో తరగతి విద్యార్థులు ఆదివారం పరామర్శించారు. స్నేహితుడి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా 50 కిలోల బియ్యం, రూ.20 వేల నగదు అందజేశారు. సతీష్ కుటుంబ సభ్యులకు పద్మశాలీ సంఘం సభ్యులు యాభైకిలోల బియ్యం, ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు గుంటుక లింగయ్య, ప్రధాన కార్యదర్శి బూర శ్రీనివాస్, వంగా సదానందం, వడ్నాల నర్సయ్య, వడ్నాల తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు సంపత్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న తూడి లచ్చయ్య

గంగాధర: మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన కొలిపాక దిలీప్ కూతురు నిత్యశ్రీ(4)గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా గ్రామానికి చెందిన తూడి లచ్చయ్య వైద్య ఖర్చుల కోసం ఆదివారం రూ.30 వేల ఆర్థికసాయం అందజేశారు. హిమ్మత్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు లచ్చయ్య రూ.10,116, బోయినిపల్లి మండల కేంద్రంలో పెద్దమ్మగుడి నిర్మాణానికి రూ.20,016 విరాళం అందజేశారు.

అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలో అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాక సతీష్, గౌరవ అధ్యక్షులుగా సొల్లు బాబు, మర్రి వెంకటస్వామి, చందుపట్ల జనార్దన్, దొంత భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా కన్నబోయిన మహేందర్, ఉపాధ్యక్షులుగా పసుల స్వామి, వేల్పుల భాస్కర్, కోడెం నర్సింగం, ఎండీ నవాబ్, ఎండీ అప్సర్, కొల్లిపాక శంకర్, ఉపాధ్యక్షులుగా సమ్మయ్య, పుష్పలత, భిక్షపతి, బాబు, శ్రీనివాస్, సొల్లు రాజమౌళి, తూముల కుమార్ స్వామి, ఎండీ అజ్జు, సొల్లు శంకర్, గుడ్డేలుగుల శ్రీనివాస్, గూనిగంటి రాజేందర్, చౌడమల రాజు, ముక్క రమేశ్ ఎన్నికయ్యారు.

కురుమ యువజన సంఘం కార్యవర్గం

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామ బీరప్ప కురుమ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎముండ్ల సాగర్, గౌరవ అధ్యక్షుడిగా మల్లేశం, ఉపాధ్యక్షుడిగా మ్యాకల మధు, ప్రధాన కార్యదర్శిగా వెల్ముల భరత్, కోశాధికారిగా ఎముండ్ల శ్రీకాంత్, కార్యదర్శిగా ఎముండ్ల సంపత్, సలహాదారుడిగా జాతరగొండ భీరయ్య, కార్యవర్గ సభ్యులుగా నాగరాజు, రాజేందర్, కుమార్, మధు, సాగర్ ఎన్నికయ్యారు.



నూతన కార్యవర్గం సభ్యులు

కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా తిరుపతిరెడ్డి

వీణవంక: బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన మారం తిరుపతిరెడ్డి నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం తిరుపతిరెడ్డి మాట్లాడారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, నియామకానికి కృషి చేసిన కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు అన్నాడి రాజిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆరెకుల సంఘం నాయకుల నిరసన



హుజూరాబాద్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ఆరెకుల సంఘం నాయకులు

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని అంబేడ్కర్ చౌక్ వద్ద ఆదివారం ఆరెకుల సంఘం నాయకులు నిరసన తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీపై బీఆర్‌ఎస్ నాయకుడు లింగంపల్లి కిషన్‌రావు తనయుడు నానాజీ, కొంతమంది వ్యక్తులు దాడికి పాల్పడ్డారని కిషన్‌రావు దిష్టిబొమ్మను దహనం చేశారు. నానాజీని బీఆర్‌ఎస్ నుంచి వెంటనే తొలగించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంపత్ రావు, రాష్ట్ర కమిటీ నాయకులు అదర్‌సండే నాగేశ్వరరావు, భావనపల్లి శివన్న, శంకర్‌రావు, జిల్లా అధ్యక్షుడు రామారావు, ఉపాధ్యక్షుడు మోహన్ రావు, వెంకన్న, శివాజి తదితరులు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ హామీ నెరవేర్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎస్పీ నాయకులు

జమ్మికుంట: అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి, తొమ్మిదేళ్లుగా ప్రజలను మోసం చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి ఇంజం వెంకటస్వామి, జాతీయ నాయకుడు రుద్రారం రామచంద్రం, రాష్ట్ర నాయకుడు రేణికుంట్ల సాగర్ అన్నారు. ఆదివారం పట్టణంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. వర్గీకరణ చేయకుండా తెలంగాణలో అధికారంలోకి వస్తామని బీజేపీ పగటికలలు కంటుందని ఎద్దేవా చేశారు. వర్గీకరణ చేయకుంటే మాదిగ, మాదిగ ఉపకులాలు సరైన సమయంలో నిర్ణయం తీసుకొని తగిన బుద్ధి చెబుతాయని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ కోసం సోమవారం కరీంనగర్‌లోని బీజేపీ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపడుతున్నామని, మాదిగ, మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పర్లపల్లి రవీందర్, దొడ్డె అనిత, దాసారపు రాజు, జూకంటి రాజేందర్, మడిపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

జమ్మికుంట: పట్టణంలో ఆదివారం సాయంత్రం హనుమాన్ శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. మహవీర్ జయంతి సందర్భంగా కళాకారుల కోలాటం, డప్పు చప్పుళ్ల మధ్య భక్తులు పురవీధుల గుండా యాత్ర కొనసాగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ నామస్మరణ చేశారు. శ్రీ పంచముఖ అంజనేయస్వామి ఆలయ చైర్మన్ పొనగంటి మల్లయ్య, సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్, పొనగంటి శ్రీలత, ఐలన్న, ప్రకాశ్ తదితరులు ఉన్నారు.



పూర్ణాహుతి హోమం

జమ్మికుంట: మండలంలోని వావిలాల ఖాదీ ప్రతిష్టాన్ సంస్థ రామాలయంలో శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పూర్ణాహుతి హోమం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సముద్రాల సుదర్శనచార్యుల వేద మంత్రోచ్చరణల మధ్య శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఖాదీప్రతిష్టాన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

